ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

వాళ్ల జాగీరా.. అవన్నీ నడువయి..

ధరణి వచ్చినంక రైతుల బాధలు తీరినయి. కార్యాలయాల చుట్టూ తిరుగుడు, అధికారులకు దండం పెట్టే పరిస్థితి పోయింది. భూమి రిజిస్ట్రేషన్ పావుగంటల అయితది. నయా పైసా ఖర్చులేదు. పాసు బుక్ ఇంటికే అస్తుంది. భూములు సేఫ్‌గా ఉన్నయి. మా వేలిముద్ర లేనిదే ఇంచు భూమి కూడా వేరోళ్లోళ్లకు ఎళ్తది. అంత పటిష్టంగా ధరణి ఉంది. కాంగ్రెసోళ్లు మళ్లీ పట్వార్ల పాలన రావాలని చూస్తున్నరు. ధరణి తీసేస్తా అంటే మేం ఎట్ల ఊకుంటం. వాళ్ల జాగీరా ఏంది..? అవన్నీ ఇక్కడ నడువయి. అసలు ధరణి అంటే వాళ్లకు తెలుసా. నోరుంది కదా..? అనీ ఏది పడితే అది మాట్లాడుతా అంటే.. ఊకునేదోడు ఎవడూ లేడు. రేవంత్‌కు బుద్ధి చెబుతం.

- జద ప్రేదేలు, రైతు, కోనాపూర్ (కొడిమ్యాల)

భూములు భద్రంగా ఉండవు..

ధరణి పోర్టల్‌తోనే రైతుల భూములు భద్రంగా ఉంటున్నాయి. రైతు వేలి ముద్ర పెడితేనే ఇంకొకరి పేరు మీదకు మారుతుంది. రైతుల ప్రయేయం లేకుండా వారి భూమిని ఇంకొకరు మార్కుకొనేందుకు అస్సలు వీలులేదు. అలాగే రిజిస్ట్రేషన్ కూడా 15 నిమిషాల్లో పూర్తవుతుంది. ఏ దళారీ వద్దకు తిరగాల్సిన అవసరం లేదు. పైసా లంచం ఇవ్వాల్సిన అక్కరలేదు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు అంటున్నట్లు భూమాత పోర్టల్ తీసుకువస్తే మళ్లీ పాత రోజులు వచ్చినట్టే. తహసీల్దార్ కార్యాలయం మొదలు గ్రామాల్లో దళారులే రాజ్యం ఏలుతారు. కౌలుదారు, అనుభవదారు కాలం పెడితే మళ్లీ చిక్కులు వచ్చినట్టే. మళ్లా కొట్టాటలు మొదలవుతయ్. కొందరు భూములను కౌలుకు ఇస్తే పట్వారీల ద్వారా తమ పేరు మీద పట్టా చేయించుకున్న సందర్భాలు అనేకగా చూసినం. కాంగ్రెస్ పార్టీ భూమాత పోర్టల్‌తో గ్రామాల్లో అలజడులకు ఆస్కారం ఉంటుంది. భూమాత వద్దే. వద్దు. ధరణియే బెస్ట్.

- రామకిష్టు గంగాధర్, రైతు, కొల్వాయి, జీర్‌పూర్ మండలం.

24 గంటలు ఉంటే వానికేం బాధ..

కేసీఆర్ సారు మాకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్సోనికి ఏం బాధ? మూడుగంటల కరెంటు ఇస్తామనేందుకు వానికి ఎంత ధైర్యం. మూడు గంటల కరెంటుతో ఒక్క మడైనా తడుస్తదా..? గతంలో ఏండ్లకేండ్లు పాలించి మమ్ముల ముంచిన్రు. ఇప్పుడు సంతోషంగా ఎవుసం చేసుకుంటే మళ్లా ముంచేందుకు వస్తమంటున్నరు. వాళ్ల తెలివికి మొక్కాలి. ఇదేకాదు ఎవుసానికి 10 హెచ్‌పీ మోటర్లను రైతులు పెట్టుకోవాలని అంటున్నారు. ఆ మోటర్లు ఎవరు వాడుతరు. అవి ఎక్కడ దొరుకుతయి. రైతులంటే అంత చులకనగా కనబడుతున్నరా..? అయినా 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఎవుసం నడుస్తదా..? మొత్తం ఆగమైపోతది. కాంగ్రెస్ వద్దు. వాళ్ల పాలన వద్దు. ఇప్పుడున్న కరెంటుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెబుతం. చిత్తుచిత్తుగా ఓడిస్తాం.

- వొడ్డేటి మల్లయ్య, రైతు కమలాపూర్(ధర్మపురి)

కాంగ్రెస్ వచ్చే దా.. సచ్చే దా..?

కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు కరెంట్‌కు మస్తు తిప్పలయ్యేది. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతదో తెలియకపోయేది. తెల్లంతాక మోటర్ కాడనే నిద్రపోయేది. మా నాన్నతో కలిసి రాత్రిపూట పోలంకాడికి పొయ్యేది. లోవోల్టేజీ కరెంట్‌తో మోటర్లు సతాయిత్తే రిపేరు చేసే సరికి కరెంటు పోయేది. పంటలు సగంలనే ఎండిపోయేది, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక రైతుల కష్టాలు దూరమైనయ్. కరెంటు సమస్యతో పంటలు ఎండిపోయిన సందర్భాలు లేవు. కానీ కాంగ్రెస్ అంటున్న మూడు గంటల కరెంట్ వల్ల పంటలు ఎండిపోవడం పక్కా. రైతులకు మేలు జరగాలంటే 24 గంటల కరెంటు ఉండాలి. రైతు పక్షపాతి కేసీఆర్ సారుకు మళ్లీ ఓటేసి గెలిపించుకోనుడే. కాంగ్రెస్ వచ్చేదా..? సచ్చేదా..? ఆ పార్టీని ఎవరూ నమ్మరు.

- పటేల్ శివారెడ్డి, రాయికల్

వాడూ వద్దు.. వాని కరెంట్ వద్దు

ఇప్పుడున్న కరెంటుతో ఎవుసాన్ని పండుగల లెక్క చేసుకుంటున్నం. నా మూడెకరాల భూమిల రూపాయి ఖర్చులే కుండ పంటలను పండిచ్చుకుంటున్నం. గత ప్రభుత్వాల పాలనల సాగునీళ్లు, సరిపడా కరెంటు లేక అరిగోస పడ్డం. వచ్చిపోయే కరెంటతో 20 గంటల మడి కూడా పారకపోయేది. పూర్తిగా తడవాలంటే రెండు రోజులు పట్టేది. ప్రస్తుతం 24 గంటల కరెంట్‌తో ఆ బాధలన్నీ తీరినయి. నేను అటు డ్రైవింగ్ పనిచేసుకుంట, ఇటు ఎవుసం చేసుకుంటున్న. నాకు వీళున్నప్పుడు వచ్చి పంటకు నీళ్లు పెట్టుకుంటున్న. కాంగ్రెస్సోడు మూడు గంటల కరెంట్ ఇస్తా, 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నడట. వానికి ఎవుసం గురించి ఏం తెలుసు. వాడూ వద్దు. వాని కరెంట్ వద్దు. ఇప్పుడే మాకు మంచిగుంది. ఆ పార్టీని తరిమికొడుతం. కేసీఆర్‌కే సపోర్టు చేస్తం.

- గోలి విలయ్య, రైతు, శనివారంపేట(కొడిమ్యాల)

వాడు మట్టి కొట్టుకపోతడు..

కాంగ్రెస్ నాయకులు రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతదని మాట్లాడుతున్నరు. వాళ్లకు అసలు వ్యవసాయం గురించి తెలువదు. మూడు గంటల కరెంటు ఇస్తే రోజు కొక్క మడి కూడా తడవదు. రేవంత్‌రెడ్డి 10 హెచ్‌పీ మోటర్ అంటున్నడు. నాకు తెలిసిన వరకు బావుల వద్ద 10హెచ్‌పీ మోటర్లను సూడలే. అంతపెద్ద మోటర్ పెట్టుకోవాలంటే చానా ఖర్చయితది. లోడ్ ఎక్కువైతది. ట్రాన్స్‌ఫార్మర్లు పుట్టపుట్ట పేలిపోతయి. ఆ మోటర్ స్పీడుకు బావులు, బోర్లల్ల చుక్క నీరుండది. మనకున్న సొలతిని బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతయి. అట్లయితే నీళ్లుంటయి.. అంతటికీ అందుతయి. నాకు 8 ఎకరాలకు 24 గంటల కరెంట్ ఉండటట్టే.. ఎప్పుడంటే అప్పుడు నీళ్లు పారించుకుంటున్నం. లేదంటే పాలాలు బీడు పెట్టుకునుడే. రైతులకు కేసీఆర్ సారు మంచిగా చేస్తుంటే ఇంత కండ్లమంటనా..? రేవంత్‌కు, ఆపార్టీ నాయకులకు పిచ్చి లేసింది. ఏం మాట్లాడుతున్నరో వాళ్లకే తెలువదు. మా రైతులతో పెట్టుకుంటే మట్టికొట్టుకపోతరు.

- కదాల వీరమల్లు, రైతు, రామకిష్టాపూర్(కొడిమ్యాల)

ధరణి పోతే ఎన్కటి గోసే

కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'మునుపు భూమికి సంబంధించిన ఏదైనా దస్తం కావాలంటే మా దగ్గర లేదంటూ రెవెన్యూ వాళ్లు ముప్పు తిప్పులు పెట్టిన్రు. ఎవరికీ చెప్పుకుంటనో చెప్పుకపో అన్నరు. ఏ అధికారి వద్దకు వెళ్లినా పని గాలే. ఏమన్నుంటే ఆ దస్తాలు చినిగిపోయినవి అనేటోళ్లు. నిజాం కాలం నాటి రికార్డులు మా దగ్గర ఉంటయా..? అని బెదిరించేటోళ్లు' అని జిల్లా రైతులు నాటి పాలనలో పడ్డ గోసను గుర్తు చేసుకున్నారు. ధరణి వచ్చిన తర్వాత ఎవరి దగ్గరకు పోవాల్సిన అవసరం లేకుండా పోయిందని, రిజిస్ట్రేషన్ అయిన వెంటనే కాగితాలు వస్తున్నాయని, తమ పాస్‌బుక్కులు పట్టుకొని పోతే చాలు ధరణిలో చూసి లోన్లు ఇస్తున్నారని సంతోష పడుతున్నారు. స్వరాష్ట్రంలోనే తమ భూములకు భద్రత ఏర్పడిందని, గ్రామాల్లో జాగల కిరికిరి పోయిందని, ఉన్నదాంట్లో కొంత అమ్ముకుంటే.. వెంటనే మా పాస్‌బుక్కులో తగ్గి.. కొన్నోళ్లు పేరిట ఎక్కుతున్నదని, వాళ్లకు మ్యుటేషన్ అయితున్నదని చెబుతున్నారు. గతంలో అమ్మినోళ్ల భూమి నుంచి కట్ అయ్యేది కాదని, కొన్నోళ్లకు ఎక్కాలంటే నెలలు తిరగాల్సి వచ్చేదని, లంచాలు ఇవ్వనిదే పని అయ్యేది కాదని, ఇటు ఏ గ్రామంలో చూసినా భూతగాదాలే కనిపించేవని, అవి హత్యలకు కూడా దారితీసేవని అప్పటి రోజుల గురించి చెప్పారు. ఇప్పుడు అంతా మంచిగున్న సమయంలో కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేస్తామంటున్నారని మండిపడుతున్నారు. ధరణి ఎత్తేస్తే ఎన్నటి లెక్క దళారులే వస్తారని, మళ్లీ గొడవలు జరుగుతాయని, అరిగోస పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గురించి ఆలోచించి ధరణిని తెచ్చి భూములకు రక్షణ కల్పించి, గొడవలు లేకుండా చేసిన కేసీఆర్‌కు కర్షకలోకం అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

- దళారీ దందా వస్తది.. భూములకు రక్షణ ఉండది
- రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
- పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షకలోకం
- కాంగ్రెస్‌ను నమ్మి పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

వ్యవసాయం పడావ్ పడ్డట్టే..



కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు అని కొత్త కథ షురూ చేస్తండ్రు. ఇగ వ్యవసాయం పడావ్ పడ్డట్టే. ఎవడూ ఎవుసం చేయడు. మంచిగ వస్తున్న కరెంట్‌ను బంద్ చేస్తే చచ్చిపోతారు. నిజానికి సీఎం కేసీఆర్ సార్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మా రైతుల బతుకులు బాగుపడ్డయి. 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధుతో నాలుగు వేళ్లు నోట్లోకి పోతున్నయి. అంతా మంచిగ ఉందంటే కాంగ్రెసోడు దరిద్రం వట్టినట్టు వట్టిండు మాకు. మూడు గంటలు అని మళ్లీ దుబాయ్, బొంబాయి, బీవండింకు పొమ్మంటరా..? మాకు ఆ బతుకులు వద్దు. ఆ 10 హెచ్‌పీ మోటర్ వద్దు. కేసీఆర్ ఇచ్చే కరెంటు బాగుంది. మళ్లీ ఈ సారి కూడా బీఆర్ఎస్‌కే మేం మద్దతు పలుకుతం. కేసీఆర్ సారు మళ్ల సీఎం అయితడు. 24 గంటల కరెంటు అట్లనే ఉంటది. మాకు రంది లేదు.

- బుద్దుల బుచ్చయ్య, రైతు, దోనూర్(ధర్మపురి)

మీటర్లు పెట్టే కాంగ్రెస్ మాకెందుకు?

- ఒకలు మీటర్లు పెట్టుమంటరు
- వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
- ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు
- ఇన్ని రోజులు కేసీఆర్ చెప్తే ఏమో అనుకున్నం
- ఇప్పుడే మాకు అర్థమైతంది
- కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటిస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు



కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'కాంగ్రెస్‌కు ఓటేస్తే బాయిలకాడ మీటర్ల పెడుతరని మాకిప్పుడు అర్థమైంది. నిన్నటి బీజేపీ కేంద్ర మంత్రి నిర్మలమ్మ కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం టీవీల్లో జూసినం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బాయిల కాడ మీటర్లు పెట్టడానికి అక్కడి ప్రభుత్వాలు ఒప్పుకున్నట్లు వార్తలు జూసినం. ఒక్క కేసీఆరే దీన్ని వ్యతిరేకించినట్టు కేంద్ర మంత్రి చెప్పింది. పాపం కేసీఆర్ ఇన్నాళ్లూ మీటర్ల మాట చెప్తే ఏమో అనుకున్నం. కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాటలు నిజం కావొచ్చనుకున్నం. కానీ, ఇప్పుడు అసలు రంగు బయటపడ్డది. ఇంకా నయం. ఎలక్షన్ తర్వాత అయితే మోసం జరిగేది' అని జిల్లా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏదేమైనా తమ మంచికే జరిగిందని, ఇప్పుడు తమకు పూర్తిగా అర్థమైందని చెబుతున్నారు. రైతుల మీద కేసీఆర్‌కు ఎంతో ప్రేమ ఉన్నదని, తమ బతుకు దెరువు కోసం కేంద్రంతోనే కొట్లాడిన కేసీఆర్‌కు కాకుండా ఇంకెవరికి ఓటేస్తామని, బరాబర్ కారు గుర్తుకే ఓటేస్తామని స్పష్టం చేస్తున్నారు. 'అవ్వా ఇన్ని అబద్ధాలా..? మేం మీటర్లు పెడుతం అనలేదని బీజేపోళ్లు, మేం ఏ రాష్ట్రంలో మీటర్లు పెట్టడానికి ఓప్పుకోలేదని కాంగ్రెసోళ్లు ఇప్పటి వరకు చెప్పిండ్రు. మమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేసిండు. మాయమాటలతో మమ్మల్ని మోసం చేసేతందుకు చూసిన్రు. మరి ఇప్పుడు అసలు గుట్టు బయట పడ్డది' అని మండిపడుతున్నారు. ఇవన్నీ చూస్తే ఎవరేం చెప్పినా వినిపించుకునేది లేదని, తమకు 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇస్తూ ఆసరా అవుతున్న కేసీఆర్‌కే అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కరెంటుతోపాటు బావుల కాడ మోటర్ బిగింపు విషయంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలు బీజేపీ కాంగ్రెస్ వ్యవహార శైలిని బట్టబయలు చేసిన నేపథ్యంలో రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

కాంగ్రెస్ నాయకులకు అంత బలుపా..



కాంగ్రెస్ నాయకులు బాగా బలుపెక్కి మాట్లాడుతున్నరు. 24 కరెంట్ వద్దు.. మూడు గంటల కరెంట్ ఇస్తమని అంటున్నరట. ఎంత ధైర్యం వాళ్లకు. నాడు కరెంటియ్యక తిప్పలు పెట్టిన్రు. అర్ధరాత్రి కరెంటు కోసం బుక్కెడంత తిని పాలం కాడికి పోయి పండెట్లోళ్లం. కరెంటు అచ్చిన టైంకు నిద్రపడితే ఎట్లా అని నొట్లే ఒక రాయిని వేసుకొని అట్ల ఒరిగిబోళ్లం. ఓసారి గట్లనే నోట్లె రాయువేసుకొని ఒరిగిన. అయినా కన్నుఅంటుకున్నుది. నాకు నిద్ర పట్టుడు కరెంటు అచ్చుడు. నిద్రలో నోట్లో వేసుకున్న రాయి కడుపులుకు పోయింది. పొలానికి నీళ్లు పారలే. గన్నీ బాధలు పడ్డం. కేసీఆర్ సారు వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్‌తో లేకుంట ఉన్నం. ఇప్పుడు మళ్లీ బాధ పెడుతా.. మూడు గంటలు ఇస్తా అంటే ఎవరూ ఊరుకోరు. 10హెచ్‌పీ మోటర్ అంటున్నడట. ఆ మోటర్ ఎట్ల ఉంటదో వాళ్లకు తెలుసా. ఒక్కసారి స్విచ్ ఒత్తితే గంట సేపట్లనే నీళ్లన్నీ అయిపోతయ్. తర్వాత ఇబ్బంది అవుతుంది. రైతులందరూ ఒకేసారి నీళ్లు పారిస్తే ఇటు మోటర్లు, అటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. మళ్లా కథ మొదటికే వస్తుంది. రైతుల బాధలు తెలిసినోళ్లు అట్లా మాట్లాడరు. సీఎం కేసీఆర్‌కు మా కష్టాలు తెలిసినవాడు కాబట్టి 24గంటల కరెంటు ఇస్తున్నడు. మాకు ఇప్పుడే మంచిగుంది. ఇట్లనే కరెంట్ కావాలి. కాంగ్రెస్ ఖతం కావాలి.

- దాసరి పోచయ్య, రైతు, దోనూర్ (ధర్మపురి మండలం)

ఒక్క మడే కూడా పారదు..

సాగుకు మూడు గంటల కరెంట్‌తో ఒక్కమడే కూడా పారదు. కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే నడువది. వాళ్ల పాలన ఎట్లుంటదో.. మా రైతులకు మంచి ఎండుడ కష్టాలు ఉంటదో మాకు తెలుసు. వాళ్ల పాలనల బతుకుడు ఉండది. చచ్చుడే. అరి గోస పెడుతరు. నాడు కరెంటియ్యక ఎంత నరకం చూపెట్టిన్రో ఇంకా మరిచిపోలే. ఇప్పుడే బీఆర్ఎస్ గవర్నమెంట్లు మంచిగ బతుకుతున్నుం. 24 గంటల కరెంట్‌తో రెండు పారేసి నాగు చేసుకుంటున్నం. కాంగ్రెసోళ్లు అన్నట్లు మూడు గంటల కరెంట్ అంటే ఎవ్వరుం ఆగమైతది. మళ్లీ కథ మొదటికే వస్తది. వాళ్లు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. ఇప్పుడు మంచి ఉండండ కష్టాలు ఎవడు చెప్పుకుంటడు. ఆ పార్టీని ఎవడు రానిస్తడు.

- ఎడ్మల బీమన్న రెడ్డి. ఆయోధ్య, రాయికల్ మండలం

వాళ్లెందుకు.. వాళ్ల పాలనెందుకు..?

10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుని ఎవుసం చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటుంటె నవ్వు వస్తుంది. అసలు మోటర్ ఎట్లుంటదో ఆయనకు తెలుసా.. కనీసం ఆ పార్టీ నాయకులకైనా తెలుసా. అది ఎవలు వాడుతరో తెలుసా. వాళ్లకు ఏం తెలువదు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నరు. ఇప్పటిదాకా రైతులం మీది మోటర్ అయితే 3హెచ్‌పీ, నీళ్లట్లది అయితే 5హెచ్‌పీ మోటర్ పెట్టుకుకోవడమే తెలుసు. 10హెచ్‌పీ మోటర్‌కు మన ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయవు. కొత్త లైన్లు వేయాలి. ఇవేమి తెలియక కాంగ్రెసోళ్లు ఏట్లా మాట్లాడుతున్నారో అర్థమైతలేదు. అందరూ నవ్వుకుంటున్నరు. గతంల కాంగ్రెస్ హయాంలో రైతులం కరంట్ గురించి పడ్డ కష్టాలు ఇంకా మరువనే లేదు. ఇప్పుడు ఎన్నికల టైంల కొత్త కథ షూరూ చేస్తున్నరు. వాళ్లను నమ్మేదోడు ఎవరూ లేరు. ఆ పార్టీ వస్తే ఇంతా ఆగమవుతది. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంకనే కరంట్ 24గంటలు ఇస్తుర్రు. ఎవుసం మంచిగ చేసుకుంటున్నం. ఇంకా వాళ్లెందుకు.. వాళ్ల పాలనెందుకు..?

- సోమిరెడ్డి సురేందర్ రెడ్డి, ఆలూరు, రాయికల్ మండలం.

10 హెచ్‌పీ మోటర్లు వాని అయ్యకొనిస్తడా..?

కాంగ్రెస్ అంటున్నట్లుగా మూడుగంటల కరెంటు ఇస్తే ఎట్ల సరిపోతది. చివరి మడికి కూడా సీరందదు. మమ్ముల మీరు విడిచిపెట్టరా..? నాడు కరెంట్ ఇయ్యక చంపుకతిన్నరు. ఇప్పుడేమో వచ్చే కరెంట్‌ను బంద్ చేస్తా అంటున్నరు. ఆనాడు రాత్రిపూట ఇచ్చే రెండు, మూడు గంటల కరెంట్ కోసం బావుల వద్దకు బార్లిబైట్లు పట్టుకొనిపోయి ఎన్నో ఇబ్బందులు పడ్డం. ఆ కష్టాలు ఇంకా మర్చిపోలే. కేసీఆర్ సర్కారు వచ్చిన తర్వాతనే మా కరెంట్ బాధలు తీరినయి. 24 గంటల ఇయ్యవట్టే మా మొఖాలు తెల్లబడ్డయి. ఎంత భూమి ఉంటే అంత పంట తీస్తున్నం. రేవంతోళ్లు ఎద్దు ఎరుకనా..? ఎవ్వసం ఎరుకనా..? ఏసీ కార్లల్ల తిరిగేటోళ్లకి మా బాధలేం తెలుసు. ఇంకా 10 హెచ్‌పీ మోటర్లను రైతులు పెట్టుకోవాలని అంటున్నడటా. ఆ మోటర్లు వాని అయ్యకొనిస్తడా..? అవి ఎవడన్నా వాడుతడా..? పెద్ద పెద్ద పరిశ్రమలల్ల ఉంటయి. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే నడువది. మా బతుకు మమ్ముల బతుకనియ్యండి. ఇప్పుడున్న కరెంటే బాగుంది.

- చెన్నమనేని వేణురావు, రైతు, హిమ్మత్‌రావుపేట(కొడిమ్యాల)

భూములన్నీ గోల్‌మాల్ చేస్తరు..

కాంగ్రెస్ ధరణిని రద్దు చేస్తామంటంది. అంత అహంకారం ఎందుకు నాకు అర్థమైతలేదు. మూడు గంటల కరెంట్ అంటరు. 10 హెచ్‌పీ మోటర్ అంటరు. ధరణిని తీసేస్తా అంటరు. మా రైతులంటే వాళ్లకు కండ్లమంట. మళ్లీ పైరవీల రాజ్యం తెచ్చి జేబులు నింపుకోవాలన్నదే వాళ్ల స్కెచ్. దళారుల ప్రమేయం పెరిగి భూములన్నీ గోల్‌మాల్ జరుగుతయ్. రైతుల మధ్య కొట్టాటలు పెడుతరు. పట్టాదారు స్థానంలో తిరిగి అనుభవదారు, మాన్యందారు కాలం పెడితే రిజఖైన పట్టాదారుకు తప్పవు తప్పవు. రోజుల తరబడి అధికారులు, లీడర్ల చుట్టూ తిరిగే రోజులు మళ్లీ వస్తయి. ఏది ఏమైనా ధరణి వ్యవస్థ ఉండాలి. కేసీఆర్ సారు మళ్లా సీఎం కావాలి. అయితడు. రైతులందరి మద్దతు కేసీఆర్ సారుకే.

- కుమ్మం కొమురయ్య, రైతు, కమలాపూర్(ధర్మపురి)

భూముల చిక్కుల్లేవు.. రంది లేకుంట ఉన్నం..

ధరణి వచ్చిన తర్వాత మా భూ సమస్యలన్నీ తీరినయి. గతంల వీని భూమి వానికి రాసి, వాని భూమి వీనికి రాని చుక్కలు చూపించిన్రు. వీఆర్వోలు, ఆర్ఐలదే రాజ్యం. పహాణీ కావాలన్న, మ్యుటేషన్ కావాలన్నా ఏండ్లు గడుస్తుండే. అంతలోనే మా భూమి వేరేటోని పేరు ఎక్కుతుండె. ఇగాంటి కష్టాలు ఎన్నో పడ్డం. కానీ కేసీఆర్ సార్ వచ్చి ధరణి తెచ్చిన తర్వాత సమస్యలన్నీ పోయినయి. ఇయ్యాల భూముల రిజిస్ట్రేషన్, మూటేషన్ ఒక్క రోజులోనే అయిపోతంది నాడు భూముల రిజిస్ట్రేషన్లు చేయాలంటే జగిత్యాలకు పోయేటోళ్లం. ఇప్పుడు మండలాఫీసులనే అయితున్నయి. మా భూములు సేఫ్‌గా ఉన్నయి. రంది లేకుంట ఉన్నం. ధరణిని తీసేతందుకు కాంగ్రెస్సోడు ఎవడు. వానితో ఏం కాదు. మాకు ఇప్పుడే మంచిగుంది.

- ఏలూరి గంగారెడ్డి, రైతు, సారంగాపూర్

కాంగ్రెస్‌ను బొందపెడుతం.

ఇంత మంచిగ ఉన్న ధరణిని తీస్తేస్తామనేందుకు కాంగ్రెస్ నాయకులకు నోరెట్ట అచ్చింది. ధరణి వచ్చిన తర్వాతనే మా రైతుల జీవితాలు బాగున్నయి. ఇయ్యాల భూమి కొనాలన్నా.. అమ్మాలన్నా నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ అయిపోతది. గతంలో రిజిస్ట్రేషన్ కోసం జగిత్యాల వరకు పోయేటోళ్లం. నెలల తరబడి పట్వారీలు, ఆర్‌ఐలు చుట్టూ తిరిగేటోళ్లం. వేలకు వేలు లంచాలు ఇచ్చినా సకాలంలో పనులు జరుగకపోయేటివి. పాసు పుస్తకాలు వచ్చేటివి కావు. ఇప్పుడైతే మండల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్లు, నిమిషాల్లో పట్టా హక్కు పత్రాలు ఇస్తున్నరు. పదిహేను రోజుల్లో పట్టా పాసుపుస్తకం వస్తున్నది. ఇంతమంచి సౌకర్యం ఉండగా, కాంగ్రెసోళ్లు పాత పద్ధతి తీసుకువస్తామని అంటున్నారు. ఇది మంచిది కాదు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెడుతం. అది మన చేతల పనే.

- బుద్దుల అంజయ్య, రైతు, దోనూర్(ధర్మపురి)

మళ్లీ ఇబ్బందులే.. దళారులొస్తరు..

కాంగ్రెస్ ధరణిని తీసేసి మళ్లీ పాత విధానం తెస్తే రైతులకు ఇబ్బందులు తప్పవు. దళారుల వ్యవస్థ మళ్లీ పుట్టుకొస్తుంది. ఇంతకుముందు వీఆర్‌వోలు, వీఆర్ఏలు ఉన్నప్పుడు తాసిల్దాఫీసుకు వోతే పైసల్లేకుంట పనిచేసేటోళ్లు కాదు. పాసుబుక్కు, మ్యుటేషన్ కోసం సార్ల చుట్టూ తిరిగి, తిరిగి యాష్టకువచ్చేది. తెలిసినోళ్లతోటి చెప్పించుకుంటే ఇన్ని పైసలిచ్చి పనజేపిచ్చుకునే దరిద్రం ఉండేది. ఇప్పుడు అసోంటి గోసలుంటవు. గంటల కొద్ది రిజిస్ట్రేషన్ కోసం ఎదురు సూసుడులేదు. పాస్‌బుక్ ఇంటికే డైరెక్ట్ వస్తున్నది. ఒకరి భూమి మరొకరి మీద మార్చిడి అయితదే బాధ లేకుండ పోయింది. ఈ విధానమే బాగుంది. మాకు ధరణి ఉండాల్సిందే. కాంగ్రెస్ నాయకులకు ఏం తెలుసు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతరు. వాళ్లు వచ్చేది ఉందా..? సచ్చేది ఉందా..?

- కాయితి శేఖర్ రెడ్డి, రైతు, సారంగాపూర్

మోటేషన్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందే

ధరణిని రద్దు చేసి పాత వ్యవస్థ వస్తే, మల్లా ఎమ్మార్వో ఆఫీసుల సుట్టూ తిరుగుడే. ఇక చెప్పుల అరుగుడే ఉంటది. ధరణిని తీస్తే పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తుంది. మళ్లీ బ్రోకర్లు పుట్టుకొస్తుంది. ఇప్పుడు ఉన్న ధరణితో సమస్యలు తొలిగిపోయాయి. ఎమ్మార్వో ఆఫీసుల చట్టాకోపాటే వెంటనే మోటేషన్ చేసి ఇస్తున్నరు. కానీ ధరణిని తీసేస్తే మోటేషన్ కావాలంటే లంచం ఇయ్యాల్సిందే. లేదంటే పనికాదు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు భూమాతను తీసుకొస్తే ఆ పార్టీ నాయకులే బ్రోకర్ల అవతారమెత్తుతరు. రైతులు ఆగం కావల్సిన పరిస్థితి వస్తది.

- బోనగిరి లక్ష్మీనర్సయ్య, రైతు, కోనాపూర్(కొడిమ్యాల)